# 18

## ఆత్మ నివసించు గృహము ...

# గృహములో దయాళుత్వము

## (గలతీయులకు 5:22-23)

ఒక క్రైస్తవ కుటుంబము సంతోషకరమైన మరియు విజయవంతమైన గృహమును ఎలాగు కలిగియుండును? ఆ గృహములో పరిశుద్ధాత్ముడు ఫలములను ఫలింపచేయునట్టు చేసుకొనుట ద్వార జరుగును. అయితే అవి ఏ విధమైన ఫలాలు? గలతీయులకు 5:22, 23లో ఇలా చెప్పుచున్నది, "అయితే ఆత్మఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము. ఇట్టివాటికి విరోధమైన నియమమేదియు లేదు."

ఆత్మ నివసించు గృహములో ప్రేమ, సంతోషము, సమాధానము, మరియు దీర్ఘ శాంతము (లేదా సహనము)తో నిండియుండును - మరియు అటువంటి లక్షణాలు ఒక సంపూర్ణమైన గృహమును ఉత్పన్నము చేయడానికి సహకరిస్తాయి. దీనికి అదనముగా ఆత్మ నివసించు గృహము బలమైనది మరియు ఆరోగ్యకరమైనది. ఎందుకనగా, NASB మరి ఇతర తర్జుమాలలో పిలువబడిన ప్రకారము "దయ" మరియు KJV దీనిని "సాధుత్వముగా" తర్జుమా చేయబడిన లక్షణాలతో అలంకరించబడింది.

### దయాళుత్వము యొక్క లక్షణం

*Chrestotes* అను గ్రీకు పదము "దయ" అని తర్జుమా చేయబడింది. ఈ పదము యొక్క వివిధ రూపాలు గ్రీకు క్రొత్త నిబంధనలో 10 సార్లు కనిపించినప్పటికి KJVలో ఇక్కడ మాత్రమే ఇది "సాధుత్వము" అని తర్జుమా చేయబడింది. మిగిలిన తొమ్మిది సార్లు KJV ఈ పదములలో (మంచి) (ఒక్కసారి) "మంచితనము" (నాలుగు సార్లు) మరియు "దయాళుత్వము" (నాలుగు సార్లు) అని తర్జుమా చేయబడింది. మిగిలిన తర్జుమాలో (Weymouth, Phillips, RSV; NRSV; NASB; NEB; NIV) చాలా తరచుగా "దయాళుత్వము" అని తర్జుమా చేయబడింది. W. E. Vine అనువారు ఈ క్రింది విధముగా అన్నారు,

> *Chrestotes* అనే పదము "మంచితనము" *(ఎ)* సత్యమైనదానిని, నీతి అనే భావంతో రోమీయులకు 3:12 ("మంచిది" అని తర్జిమా చేయబడింది); *(బి)* హృదయములోని లేదా దయతోకూడిన పనిని, దేవుని గూర్చి చెప్పబడిన అర్ధంతో రోమీయులకు 2:4; 11:22 (3 సార్లు); ఎఫెసీయులకు 2:7 ("దయాళుత్వము"); తీతుకు 3:4 ("దయాళుత్వము"); శిష్యుల యెడల చూపబడిన "దయగా" వర్ణించబడింది, 2 కొరింథీయులకు 6:6; కొలొస్సయులకు 3:12; గలతీయులకు 5:22. ...[1]

C. F. Hogg and W. E. Vine అనువారు గలతీయులకు వ్రాసిన పత్రిక పై వారు చేసిన పరిశోధనను బట్టి *chrestotes* ను ఈ క్రింది విధముగా నిర్వచించారు:

> ... మంచితనము, కాని ఇది అసలు ఒక లక్షణముగా మాత్రమే కాక ఇది క్రియలలో మంచితనము, అది క్రియలలో వ్యక్తపరచుకొనేది, అయితే మంచితనము పాపమునకు వ్యతిరేఖముగా కోపముతో వ్యక్తపరచుట కాదు, ఎందుకనగా రోమీయులకు 11:22లోని ఇది ఉగ్రతతో విభేదించేది. కాని దయతో, మమత, జాలితో, పాపమునకు వ్యతిరేఖముగా కోపమును వ్యక్తపరచవలెను.[2]

వేరొక వ్యక్తి పట్ల ఒక వ్యక్తి యొక్క చర్యను దీనిని అన్వయిస్తే, ఈ పదము యొక్క మేలైన భాషాంతరము "దయ" అని.

## దయ యొక్క ఆవశ్యకత

పరిశుద్ధాత్మ ఫలమైన ఈ లక్షణము సంతోషకరమైన గృహానికి ప్రాముఖ్యమైనది. *వాస్తవానికి, కుటుంబములోని మేలైన సంబంధాలలో దయయనేది ప్రాముఖ్యమైనది.* "క్రైస్తవ్యమంటే ఏమిటి?" అనే ప్రసంగములో "దయయే గృహములోని క్రైస్తవ్యం"[3] అని డేవిడ్ రోపర్ చెప్పాడు. ఆయన సరిగానే చెప్పాడు. గృహములో మనకు దయ చాలా అవసరమైయున్నది.

ఎందుకు? ఎందుకనగా గృహము అనేక కాలాలుపాటు నిలుచుచూ, సంతోషకరమైనదిగా ఉండగలుగునట్లు గృహములోని ప్రతి మనుష్యుడు ఒకరినొకరు ఓర్చుకొనుచూ, సహనము కలిగియుండవచ్చు అయినా, గృహం సంతోషం లేనిదిగా ఉండును. గృహములో ప్రతి ఒక్కరు క్రైస్తవులైయుండవచ్చు, దాని ఫలితముగా గృహము కొంత సమాధానమును కలిగియుండును కాని – అది సంతోషకరమైన కుటుంబంలాంటిది కాకపోవచ్చు. ఒక గృహము శాశ్వతముగా ఉండవచ్చు అయినప్పటికి అది శాశ్వతముగా, భయంకరమైన అసహ్యాకరమైనదిగా ఉండవచ్చు. ఇది చిరునవ్వులు లేని స్థలమైయుండవచ్చు. సంతోష భావమును లేని చోటై యుండవచ్చు. ఒక జంట తమ వైఖరిని ఈ విధముగా వ్యక్తపరచవచ్చు: "నాకు తప్పదు కాబట్టి నేను (లేదా కుటుంబము) ఈ వివాహములో కలిసి ఉన్నాను కాని వాస్తవమునకు నాకు ఇది ఇష్టము లేదు."

ఒక గృహములోని భాగస్వాములు ఎప్పుడు మంచము మీద నుంచి లేచి పండ్లు రుద్దుకుంటూ, "నా వైవాహిక జీవితములో మరొక ప్రారంభమైంది, నా వల్ల కాదు; అదంటే నాకు అసహ్యము, కాని నాకు తప్పదు నేను దీనికి బంధీనీ, నేను దానిని చేయక తప్పదు! కాని నేను ఎంత మాత్రము దీనిని అనుభవించలేకపోవుచున్నాను!" అనే పరిస్థితి కలిగియుండి యుండవచ్చు. అప్పుడు ఇద్దరు వాడిన ముఖమును పెట్టుకొని, సంతోషకరముగా ఆ రోజును గడుపుతారు. తరువాత మరి కొందరు, వారి వైవాహిక జీవితములో వేరొక రోజును ఎదుర్కొనుటయంటే పెందలకాడే లేచుట మరియు అటు తరువాత దాని పనులలో అనగా ఉదాహరణకు డాక్టర్ దగ్గరకు వెళ్లుట, పనికి వెళ్లుట వాటిలో నిమగ్నమౌతారు – వారికి అది తప్పకచేయవలసినదే కాని అది చాలా భయంకరమైనది. దానిలో సంతోషమనే నిరీక్షణ యుండదు.

కేవలం ఒక నిశ్చయతతో ఒక కుటుంబం తమ గృహమును ఎలా భయంకరమైన స్థలముగా ఉండకుండునట్లు చూచుకొనగలదు? *నాణ్యమైన మానవ సంబంధాలు* అటువంటి పరిస్థితి రాకుండా కాపాడి తమ గృహమును సంతోషకరమైన ప్రదేశముగా చేయును. ఏది

అటువంటి సంబంధాలను ఏర్పరచగలదు? భార్య భర్తతో మరియు తల్లిదండ్రులు లేదా పిల్లలు మంచి సంబంధాలను కలిగి యండడానికి ఎంత ఖర్చుగును? వివాహ బంధము అత్యంత సన్నిహితమైనదైనప్పటికి అది ఇతర ఏ సంబంధాలకంటేను, భిన్నమైనది కాదు. వివాహానికి వెలుపల మనము స్నేహితులను కలిగియుండునట్లు మరియు వారిలో సన్నిహిత వ్యక్తిగత సంబంధమును కలిగియుండునట్లు చేయు లక్షణాలు గృహములో కూడ మంచి సంబంధాలను పెంచిపోషించును.

ఎక్కడైననూ సరే మంచి మానవీయ సంబంధాలను ఉత్పన్నము చేయుచున్న లక్షణాలేవి? వాటిలో ఒకటి *"దయ." నాణ్యమైన సంబంధాలకు దయయనేది ప్రాముఖ్యమైనది. దయాళుత్వం* అనేది చిన్న లక్షణంగా పిలువబడింది. కాని క్రైస్తవులు దీనిని ప్రత్యేకముగా గృహములో ప్రధానమైన లక్షణముగా చూడవలెను. ఎఫెసీయులకు 4:32 "ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణాహృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకనినొకడు క్షమించుడి" అని చెప్పుచున్నది.

## దయాళుత్వమును అన్వయించుట

ప్రాముఖ్యముగా, గృహములో మనము మూడు విధాలుగా దయా గుణమును కలిగియుండ వలసినవారమై యున్నాము.

### తీర్పుతీర్చుటలో దయాళుత్వము

గృహములో ఇతరులకు *తీర్పు తీర్చు విషయాలు మనము దయాగుణమును కలిగియుండవలసిన* వారమైయున్నాము. ఇతరులకు తీర్పుతీర్చకుండా మనము వారి విషయంలో దయను కలిగియుండవచ్చు. "మీరు తీర్పు తీర్చకుడి - అప్పుడు మిమ్మును గూర్చి తీర్పుతీర్చబడదు" (మత్తయి 7:1) అని యేసు అన్నాడు. మనము ఎన్నడును ఇతరుల పనులను విలువకట్ట కూడదని ఆయన ఎప్పుడూ చెప్పలేదు అయితే యేసు చెప్పినదేమిటి? (ఎ) మనము ఇతరుల తప్పులను ఎంచేముందు మనము మన సొంత తప్పిదములను నిర్లక్ష్యము చేయకూడదు (మత్తయి 7:3-5). (బి) తీర్పు తీర్చుటకు మనము మనకు అన్వయించుకున్న దానికంటే వేరే విధానాలను ఉపయోగించరాదు. (సి) మనము ఇతరుల యొక్క ఉద్దేశాలను తీర్పు తీర్చకూడదు. (డి) మనము ఇతరుల పనులను విలువకట్టునప్పుడు కఠినముగా, కోపముగా క్రూరముగా ఉండరాదు.

గృహములో మనము తీర్పుతీర్చునప్పుడు ఎట్లు దయాళుత్వమును కలిగియుందుము? ఈ క్రింది సూచించిన మూడు సలహాలు ప్రాముఖ్యమైనవిగా కనబడుచున్నది.

1. *మనము అధిక కఠినముగా, కోపముగా, క్రూరముగా, ఉండకూడదు.* "తండ్రులారా మీ పిల్లలకు కోపము రేపక ప్రభువుయొక్క శిక్షలోను బోధలోను వారిని పెంచుడి" (ఎఫెసీయులకు 6:4; కొలొస్సయులకు 3:19 చూడు) అని వ్రాసినప్పుడు పౌలు బహుశ ఈ విధమైన ఉపదేశమును తన మనస్సులో కలిగియుండవచ్చు. భార్య/భర్తల మరియు పిల్లలు/తల్లిదండ్రుల సంబంధాల మధ్య ప్రాముఖ్యముగా నాయకులైనవారు ఇతరుల పట్ల కఠినముగా ఉండరాదనేది చాలా ముఖ్యమైనది.

2. *దీనికి ప్రతిగా ప్రతివారు కుటుంబములోని వారిని గూర్చి మేలైన రీతిలో ఆలోచించవలసిన వారైయున్నారు.* మనము ఇతరుల తప్పిదమును బలహీనతల యందు కాక వారి యొక్క శక్తి సామార్థ్యలపై మనస్సు నిలుపవలసినవారమైయున్నాం. వారిని మంచి మనుష్యులుగా అలోచించవలెను. మనము వారి మేలును కోరుకొన్నట్టయితే వారు కూడ మన అంచనాల మేరకు జీవిస్తారు. మనలోనే నెరవేరే ఒక విషయం కాదు అది. ఒక వ్యక్తి తన కుమారుని గూర్చి "వీడు జొయ్, ఈ ఊరి మొత్తములో చాలా చెడ్డ పిల్లలవాడు" అని చెప్పే చెడ్డ అలవాటును కలిగియున్నాడు. నా తండ్రి, "ఇతనే జొయ్, ఊరిలో మంచి పిల్లవాడు" అని చెప్పాడు. మన పిల్లలు "చెడ్డవారిని" మనము సూచించకూడదు. పిల్లలను గద్దించుటకైన మేలైన మార్గము "నీవు చేసిన దానిని బట్టి నేను నిరుత్సాహపడ్డాను" అని చెప్పుట.

3. *మనము ఇతరుల యొక్క ఉద్దేశములను తీర్పుతీర్చలేము.* మనము మన పిల్లలతో వ్యవహరించేటప్పుడు పిల్లలు ఏం చేసారో, ఎందుకు చేశారో తెలుసు అనుకుంటున్నాము కాని మనకు వారిని గూర్చి ఖచ్చితముగా తెలియదు. మనము వారి ప్రవర్తననే పరిగణలోనికి తీసుకోవాలి కాని వారి భావాలు ఉద్దేశాలతో చెలగాటమాడకూడదు. మనము విలపించిన విషయాలను గూర్చి మన భాగస్వామితో మాట్లడుచున్నప్పుడు లేదా ఏదైనా విషయముపై మనము ఏకీభవించినప్పుడు ఒక కోపపూరితమైన ముగింపుకు చేరుకొనుట నుండి మనము తప్పక తప్పించుకొనవలెను. "నన్ను ఇబ్బందిపెట్టుటకే ఆయన ఇది చేశాడు. లేదా నన్ను పిచ్చివాణ్ణి చేయుటకే" ఆమె ఇది చేసింది అని ఎప్పుడు అనుకొనరాదు. మనము భావాలు మరియు ఉద్దేశాల పై దృష్టిసాధించకూడదు గాని ప్రవర్తనపై మాత్రమే దృష్టిసాదించాలి.

**సంభాషణలో దయాళుత్వము**

గృహములోని మన *సంభాషణలో దయాళుత్వము* ఉండవలెను. కుటుంబ సభ్యులకు ఏమి చెప్పుచున్నామో, లేదా ఎలా చెప్పుచున్నామో అనే విషయాలలో జాగ్రత్త కలిగియుండి మనము ఒకరితో ఒకరము దయకలిగి మాట్లాడవలెను – మనము మిగిలిన ఏ ప్రదేశాలలో కూడ కలిగియుండని స్వేచ్ఛను గృహములో కొంత ఎక్కువగా కలిగియుండినప్పటికి దేనినైనా మన ఇష్టము వచ్చిన రీతిలో చెప్పవచ్చునను కొనకూడదు. కొన్ని విషయాలను కొన్ని విధానాలలో చెప్పుట వలన పరిస్థితులు విషమముగా మారుతాయి. చెడ్డ విషయాన్ని చెడ్డ విధానములో చెప్పుట భార్యభర్తల మధ్యగల సంబంధాన్ని ఎన్నడును తిరిగి బాగుచేయలేని విధముగా పాడుచేయును.

ఇంకా చూసినట్టయితే, కొన్ని విషయాలు కుటుంబములో చెప్పకూడని మరియు మాట్లాడకూడనవి కాబట్టి కుటుంబ సభ్యులు అటువంటి వాటి విషయములో జాగ్రత్తగా ఉండవలసిన వారైయున్నారు. ఉదాహరణకు, కుటుంబంలో భాగస్వాములు ఎవరు కూడ పెండ్లి కాకముందు తాము కలిగియున్న సంబంధాలను గూర్చి చర్చించరాదు.[4] "నేను పాపాన్ని రహస్యముగా ఉంచినట్టయితే నాకు బావుంటుందా?" అనేది ప్రశ్నకాదు "ఇలా చెప్పుట నాకు సహకరించునా?" అనేది ప్రశ్న. ఆ విధముగా చేసిన పాపాలను ఒప్పుకొనట వలన సంబంధాలను బలపరచి, భాగస్వాములను ప్రోత్సహించి, వివాహానికి సహకరించే అవకాశము లేదు.

ఏది ఏమైనప్పటికి ప్రాముఖ్యముగా మనము మనకు నచ్చినది నచ్చినట్లుగా చెప్పుటలో

స్వేచ్ఛను కలిగియుండలేము. ఎందుకనగా, మనమేమి చెప్పుచున్నామో, ఎలా చెప్పుచున్నామో, జాగ్రత్తగా చూసుకొనుమని బైబిల్ హెచ్చరించుచున్నది:

యాకోబు 3:6–"నాలుక అగ్నియే," (క్రైస్తవులు తమ నాలుకను అదుపులో పెట్టుకొనుటకు చేయవలసిందంతా చేయవలనని అతడు తెలుపుతున్నాడు.)

మత్తయి 12:36, 37 – "నేను మీతో చెప్పునదేమనగా మనుష్యులు పలుకు వ్యర్థమైన ప్రతి మాటను గూర్చియు విమర్శ దినమున లెక్కచెప్పవలసియుండును. నీ మాటలను బట్టి నీతి మంతుడవని తీర్పునొందుదువు, నీ మాటలను బట్టియే అపరాధివని తీర్పునొందుదువు."

కొలొస్సయులకు 4:6 – "ప్రతి మనుష్యునికి ఏలాగు ప్రత్యుత్తరమియ్యవలెనో అది మీరు తెలిసికొనుటకై మీ సంభాషణ ఉప్పువేసినట్టు ఎల్లప్పుడు రుచిగలదిగాను కృపాసహితముగాను ఉండనియ్యుడి."

ఎఫెసీయులకు 4:29 – "వినువారికి మేలు కలుగునట్లు అవసరమునుబట్టి క్షేమాభివృద్ధికరమైన అనుకూలవచనమే పలుకుడి గాని దుర్భాషయేదైనను మీనోట రానియ్యకుడి."

సామెతలు 15:1 – "మృదువైన మాట క్రోధమును చలార్చును. నొప్పించు మాట కోపమును రేపును."

మనము గృహములో *దయగా ఎట్లు మాట్లాడవలసిన* వారమైయున్నాము?

*మనము మర్యాదపూర్వకమైన మాటలను మాట్లాడవచ్చు.* "దయచేసి" మరియు "కృతజ్ఞతలు" మరియు "క్షమించండి" అను మాటల యొక్క ప్రయోగము గృహములో తరచూ బోధించవలసినదైయుంది.

*అభినందనీయమైన మాటలు మాట్లాడవచ్చు.* నా "భార్య బావుటుంది, మరియు వంట కూడ బాగా చేస్తుంది" అని నేను చివరిసారిగా నా భార్యతో చెప్పినదెప్పుడు, "నేను నిన్ను అభినందించుచున్నాను అని నా పిల్లవానితోను లేదా పాపికి చివరిగా చెప్పినదెప్పుడు?" అని ఈ విధమైన ప్రశ్నలు మనలో ప్రతి ఒక్కరు ప్రశ్నించుకోవచ్చు. స్వచ్ఛమైన అభినందనీయమైన మాటల కంటే మరేదియు జీవితాన్ని ఓర్పు కలిగినదిగా చేయదు.

*మనము ప్రోత్సహకరమైన మాటలు మాట్లాడవచ్చు.* గృహమనేది తరచూ ప్రోత్సహకరమైన మాటలు వినబడు స్థలము కావలెను. ఏది ఏమైనప్పటికి కుటుంబములో తరచూ ఒకరితో ఒకరు నిరుత్సాహకరమైన మాటలు మాట్లాడుకుంటారు, పిల్లలు ఆడుకొనేటప్పుడు తల్లిదండ్రులు ఒకరితో ఒకరు తరచూ ఎలా మాట్లాడుకుంటారో మనము తరచూ వింటూనే ఉంటాము. వారు ప్రోత్సహకరమైన మాటలు మాట్లాడుతుంటారు లేదా నిరుత్సాహకరమైన మాటలు మాట్లాడుతుంటారు? కొంతమంది భార్యలు లేదా భర్తలు మరియు తల్లిదండ్రులు వారి పిల్లలతో పరిహాసముగా, ఎత్తిపోటుగా మాట్లాడుతుంటారు ఏది కూడ తక్కువ దయను కలిగియుండదు.

*మనము ఆసక్తి మరియు చింత గలిగిన మాటలు మాట్లాడవచ్చు.* ఉదాహరణకు స్కూల్‌లో విజయం సాధించిన పిల్లలకును మరియు పడిపోయిన పిల్లలకును మధ్యగల తేడాను బట్టి తల్లిదండ్రులు తరచూ తమ పిల్లల స్కూల్ పనులలో ఆసక్తి చూపుతారు. గృహములో వ్యక్తి

చేయుచున్న దానిని గూర్చి గృహములో ఒకరితో ఒకరునొరు ప్రోత్సహకరమైన మాటలు మాట్లాడుటయనేది ప్రాముఖ్యమైనది.

*మనము మొదటిగా, దయతో, యథార్థముగా మాట్లాడవచ్చు.* మాట్లాడే విధానము మాట్లాడే విషయముతో ముఖ్యమైనది కాకపోవచ్చును కాని అదే ముఖ్యమైనది. కాబట్టి మనం ప్రేమపూరితమైన మాటలు మాట్లాడునట్లు మనము జ్ఞానము కలిగి ప్రయత్నము చేయవలెను. చివరకు వివిద రకాల మాట్లాడు శైలిలును కూడ పరిగణలోనికి తీసుకుంటుండాలి. గృహములో దయాళుత్వముతో కూడిన వాతావరణాన్ని ఉత్పన్నము చేయవలెను.

## క్రియలలో దయాళుత్వము

గృహములో, మనము క్రియలలో కూడ *దయాళుత్వమును కలిగియుండవలసిన వారమైయున్నాము.* మనము ఇతరుల పట్ల దయాగుణముతో వ్యవహరించవలసిన వారమైయున్నాము. గృహమనేది మనము “మేలైనరీతిలో ఆధరించబడి నీచముగా వ్యవహరించెడి ప్రదేశము” అని కొందరు అన్నారు. “కొంతమంది స్త్రీలు మరియు పురుషులు వారు పనిచేసే మార్కెట్ స్థలాలలో దయతో వ్యవహరిస్తూ వారు కలుసుకొనే ప్రతివానితోను దయగా మాట్లాడుతారు. కాని, వారు తిరిగి రాత్రి ఇంటికి వెళ్లినప్పుడు వారి కుటుంబములో ఉన్నవారితో క్రూరంగా వ్యవహరిస్తారు” (యాకోబు 3:10). మనము ఇతరుల పట్ల ఎంత దయాళుత్వముతో వ్యవహరిస్తామో, గృహములో కూడ మనము అంతే దయగా వ్యవహరించవలెను.

క్రియలలో దయాళుత్వము ఏమిటి? J. C. Bailey[5] ఎబెద్మెలకు యిర్మీయాను గోతిలోనుండి రక్షించిన సందర్భమును ఉదాహరణగా ఉపయోగించాడు:

> రాజు బెన్యామీను ద్వారమున కూర్చునియుండగా రాజు ఇంటిలోని కూషీయుడగు ఎబెద్మెలెకను షండుడు, వారు యిర్మీయాను గోతిలో వేసిరను సంగతి విని, రాజు నగరులో నుండి బయలువెళ్లి రాజుతో ఈలాగు మనవి చేసెను రాజా, నా యేలినవాడా, ఆ గోతిలో వేయబడిన యిర్మీయా అను ప్రవక్తయెడల ఈ మనుష్యులు చేసినది యావత్తును అన్యాయము; అతడున్న చోటను అతడు ఆకలిచేత చచ్చును, పట్టణములోనైనను ఇంకనూ రొట్టెలేమియు లేవు. అందుకు రాజు – నీవు ఇక్కడనుండి ముప్పదిమంది మనుష్యులను వెంటబెట్టుకొని పోయి, ప్రవక్తయైన యిర్మీయా చావకమునుపు ఆ గోతిలోనుండి అతని తీయించుమని కూషీయుడగు ఎబెద్మెలెకునకు సెలవియ్యగా ఎబెద్మెలెకు ఆ మనుష్యులను వెంటబెట్టుకొని రాజనగరులో ఖజానా క్రింది గదిలోనికి వచ్చి, అచ్చటనుండి పాతవైన చింకిబట్టలను చిరిగి చీరాకులైన గుడ్డపాతలను తీసుకొనిపోయి, ఆ గోతిలోనున్న యిర్మీయా పట్టుకొనునట్లుగా త్రాళ్లచేత వాటిని దింపి – పాతవై చిరిగి చీరాకులైన ఈ బట్టలను త్రాళ్లమీద నీ చంకలక్రింద పెట్టుకొనుమని అతనితో చెప్పెను. యిర్మీయా ఆలాగు చేయగా వారు యిర్మీయాను త్రాళ్లతో చేదుకొని ఆ గోతిలోనుండి వెలుపలికి తీసిరి; అప్పుడు యిర్మీయా బందీగృహ శాలలో నివసించెను (యిర్మీయా 38:7–13).

దయాళుత్వము అనగా యిర్మీయా తన శరీరానికి మరియు చంకలక్రింద మధ్య పెట్టుకొనడానికి వేసిన త్రాళ్ళవంటిది అని బెయిలీ చెప్పాడు. తరువాత, మరికొంతమంది దయాళుత్వము అనగా “రెండవ మైలు నడుచుట” (మత్తయి 5:41) అని చెప్పిరి. ఆశించినదానికంటే మరికొంత ఎక్కువ చేయుట జీవితమును సుళువుగా చేయును మరియు యితరులకు

ఆనందమును కలిగించును.

మన పిల్లల పట్ల దయాళుత్వమనునది ...

- వారితో సమయాన్ని గడుపుట,
- వారితో ఆడుకొనుట,
- మనము వేరు వేరు ప్రాంతములకు వెళ్ళినప్పుడు వారిని వెంటతీసుకొని వెళ్ళుట,
- బాధపెట్టుటకు బదులు వారిని ముద్దాడవలెను,
- పరిస్థితులు బాగా లేనప్పుడు వారి భారమును మోయుటకు భుజమును అందించుట,
- వారు విఫలమైనప్పుడు ప్రోత్సాహమును మరియు క్షమాపణను అదించుట.

వీటిలో ఏదికూడ తల్లిదండ్రులకు అనివార్యకార్యం కాదు. అవిలేకుండా మనము మన పిల్లలకు ఆహారమును, బట్టలు, చివరికి ఆత్మీయ నడిపింపును దయచేయగలము. అయినప్పటికి, అటువంటివి అందించుట దయాళుత్వము. ఇవి మనకును మరియు మన పిల్లలకును ప్రయోజనకరం.

భార్య లేదా భర్త పట్ల దయాగుణమును ఈ క్రింది విధానములలో వ్యక్తపరచవచ్చు:

- ఆమె సాధించిన వాటిని గుర్తించుట, విపత్తులను వైఫల్యాలను మరచుట,
- ఎల్లప్పుడు ఆమెను లేదా అతనిని బలపరచుట, పడవేయాలని ప్రయత్నించకుండుట,
- ఆమె లేదా అతని పట్ల "చిన్న విషయాలను" చేయుట,
- ఆయనకు నచ్చినట్లు వంట చేయుట,
- ఆమె కోరుకున్న చోటికి తీసుకువెళ్ళుట,
- "నేను నిన్ను ప్రేమిస్తున్నాను" అని చెప్పుట,
- ప్రత్యేకమైన విధానములో ప్రేమను చూపుట.

అన్నింటికంటే కూడ దయాళుత్వము బహుశ వివేకము (తెలివి) అయ్యియుండవచ్చు. వివాహము గూర్చి సలహాలు యిచ్చువారు చాలామంది వెళ్ళిన వారు తమ పెండ్లి అయిన క్రొత్తలో కలిగియున్నట్లు భర్త ఎల్లప్పుడు శృంగారాన్ని కొనసాగించాలని, ఆమె "అబ్బా" అనేలాగున ఆమెను సంతృప్తిపరచుటకు ఆమెకు కొన్ని చిన్నచిన్న బహుమతులు యిస్తుండాలని సలహాలు యిస్తుంటారు. సందేహము లేకుండా అటువంటివి భార్య మెచ్చుకొనేలా చేయును. ఏది ఏమైనప్పటికి ఆమె మేలైన రీతిలో అనుభూతిని పొందునట్లు చేయునది ఆమె భర్త ఆమెపట్ల శృంగారముగా వ్యవహరించుట వలన కాదుకాని ఆయన ఆమె యొక్క ప్రతి ఆలోచనలను పరిగణలోనికి తీసుకొనుటయే. ఆమె పట్ల మేలైనది ఇచ్చు విషయములలో అసలు ఎటువంటి స్వార్థగుణమును కలిగియుండకూడదు (ఉదాహరణకు భర్త తనకు ఎక్కువగా ఉపయోగపడే వాటిని తన భార్యకు కొని ఇచ్చుట). దాదాపు భర్త కేవలము శృంగారముగా గుర్తించబడినదే కాక ఇంకా నిరంతరముగా అతను ఆమెను గూర్చి ఆలోచిస్తున్నాడని ఆమెకూడ సమానరీతిలో మంచిగా ఆమెకొరుకు తెచ్చే బహుమతి ప్రాముఖ్యమైనది కాకపోయినను అతడు ఆమె పట్ల

ఆలోచన పూర్వకముగా చింత కలిగి ఆమె యొక్క శ్రేయస్సు ఆలోచించుట ప్రాముఖ్యము.

దయా గుణముగా, "నేను నా భార్యకు కావలసిన దేనిని నేను అందించగలను?" లేక "నేను ఎలా ఆయనకు సహకారిగా ఉందును" అని అడుగట (చూడు ఆదికాండము 2:18, 20; KJV.) కొద్దిపాటి దయాళుత్వములో ఈ క్రిందివి చేర్చబడియుండవచ్చు:

- ఆమెకు కావలసినది చేయుట లేదా కొనుట.
- ఇంటి పనులలో ఆమెకు సహకరించుట.
- ఆమెతో మాట్లాడుటకు మరియు నిజముగా ఆమె చేప్పేది వినుటకును సమయమును వెచ్చించుట.
- కలిసి సమయాన్ని గడుపుట.

ఇవ్వనీ దయాళుత్వమును ప్రదర్శించే క్రియలు. ఇవి చిన్నవైనప్పటికి వైవాహిక సంబంధములో గొప్ప ప్రాముఖ్యతను కలిగియున్నవి.

## ముగింపు

గృహములో మనము ఎక్కువగా ప్రేమించేవారి మధ్య మరియు మనము పెద్ద వివాదాలను మరియు వాదనలను కలిగియున్నమో ఎప్పుడైనా ఆలోచించారా? వాస్తవమనేది అంత ఆశ్చర్యమైనదిగా ఉండకపోవచ్చు. ఎందుకంటే, మనము మన కుటుంబాలతో ఎంత ఆశ్చర్యకరమైన సన్నిహితముగా ఉంటాము – ఇతర ఏ సంబంధములకంటే కూడ మనము మన కుటుంబానికి దగ్గరగా ఉంటాము. ఎప్పుడైతే ప్రజలు కలిసి సన్నిహితముగా జీవిస్తారో మనస్పర్థలు చాలా కొద్ది కాలములోనే ఏర్పడతాయి. విడివిడిగా కదులుతున్న రెండు చక్రాలు ఎప్పుడు ఘర్షణను కలిగించవు. కాని వాటిని జనులు వ్యవహరించునట్లుగానే దగ్గరకు తెచ్చామంటే ఘర్షణలు అధికమగుటకు బలము కలిగియుండును.

మనము ఎట్లు వివాదాలను తగ్గించుకొనవచ్చు లేదా వాటిని పూర్తిగా నివారించవచ్చు? దయాళుత్వమనేది ఘర్షణలు తగ్గించు లేదా పూర్తిగా తొలగించు ఇంధనము. దయాళుత్వమును స్వేచ్ఛపూర్వకముగా అన్వయించుట ద్వారా ఘర్షణను తొలగించుటచే గృహములో సంతోషముగా కలిసిమెలిసి జీవించుటను సాధ్యముచేయును.

---

సూచనలు

[1]W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Publishers, 1985), 274. [2]C. F. Hogg and W. E. Vine, *The Epistle to the Galatians* (Grand Rapids, Mich.: Kregel Publications, 1921), 292. [3]David Roper, "What Is Christianity?" *The Preacher's Periodical* 3 (August 1982): 21. [4]వేరొకరితో సంబంధము కలిగియుండుటయనేది పాపము. వివాహానికి వెలుపల లైంగిక సంబంధమును కలిగియున్న క్రైస్తవులు తప్పక క్షమాపణపొందవలెను. ఏదిఏమైనప్పటికి వివాహానికి మించి చేసిన పాపములు వివాహము తరువాత భాగస్వామిలో ఒప్పుకోవాలని కోరబడలేదు. కాని ఒక వ్యక్తి ఎయిడ్స్ వంటి రోగాలు ఉంటే అతడు వివాహము చేసుకొనేముందు దాని గూర్చి ఉన్న భాగస్వామికి తెలియజేయాలి. [5]J. C. Bailey, sermon presented in Weyburn, Saskatchewan, Canada, in the early 1960's.